కల్యాణం.. వైభోగం

శ్రీరామచంద్రుని కల్యాణం

'సిరి కల్యాణపు బొట్టును పెట్టి.. మణి భాసికమును నుదుటన గట్టి.. ఆణి ముత్యములు తలంబ్రాలుగా ఇరువుల మెరిసిన సీతారాముల కల్యాణము చూతము రారండి..' అంటూ సాగిన జానకిరాముల కల్యాణం.. భక్తులను భక్తిపారవశ్యంలో ఓలలాడించింది. శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం జిల్లాలోని అన్ని ఆలయాల్లోనూ సీతారాముల కల్యాణోత్సవాలు అత్యంత రమణీయంగా సాగాయి. బుధవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సాగిన ఈ కల్యాణోత్సవాన్ని కనులారా వీక్షించిన భక్తులు.. మదినిండా భక్తి భావంతో తన్మయత్వం చెందారు. కాగా, ఆయా ఆలయ కమిటీల బాధ్యులు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పులిహోర, పానకం, మజ్జిగ పంపిణీ చేశారు.

– నమస్తే నెట్‌వర్క్


ముదిగొండ: సీతారాముల కల్యాణ మహోత్సవం

సత్తుపల్లి: జవహర్ నగర్ కృష్ణ మందిరం కల్యాణోత్సవం

వేంసూరు: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

ఎర్రుపాలెం: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వేంసూరు: పులిహోర, పానకం అందిస్తున్న ముస్లిం మహిళ

రఘునాథపాలెం: మంగళసూత్రం చూపిస్తున్న అర్చకుడు

తిరుమలాయపాలెం: సుబ్లేడులో కల్యాణ మహోత్సం

పెనబల్లి: పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ముస్లిం దంపతులు


మధిర: కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

నేలకొండపల్లి: భక్త రామదాసు మందిరంలో

వైరా రూరల్: కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

కూసుమంచి: రామాలయంలో కల్యాణోత్సం

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న తుంబూరు దయాకర్‌రెడ్డి

ఖమ్మం రూరల్ : పూజలు చేస్తున్న ఎంపీపీ ఉమ, బెల్లం వేణు

బోనకల్లు: ముష్టికుంట్లలో కల్యాణోత్సవం

వైరా రూరల్: భక్తులకు అన్నదానం

రఘునాథపాలెం : పాండురంగాపురంలో సీతారాములకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకొస్తున్న దంపతులు

మజ్జిగ పంపిణీ చేస్తున్న మై పీపుల్ సంస్థ బాధ్యులు

కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

ఖమ్మం: పూజలు చేస్తున్న మేయర్ దంపతులు

మామిడి తోరణాలు కడుతున్న కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దండా జ్యోతిరెడ్డి, కమిటీ సభ్యులు

ప్రకటన

ఇందుమూలముగా నాకయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రుబీన సమీన్**, C/o : **గుడిపెల్లి అనిల్ కుమార్, వయస్సు** : 31 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 3-50, 21 పిట్ ఏరియా, తిలక్ నగర్, రొంపేడు, ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా కయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా కూసుమంచి సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ సబ్ రిజిస్ట్రార్ కూసుమంచి, రఘునాథపాలెం మండలం, వేపకుంట్ల గ్రామ పంచాయితి పరిధిలో, వేపకుంట్ల రెవిన్యూ గ్రామ సర్వే నెం. 268/అ, 268/అ/2, 268/అ/4/2, 268/అ/3, 268/అ/4/1 మిం.లే., ప్లాటు నెం. 44, 45, 48, 49 (Each one Plot area: 125-00 Sq.Yds), విస్తీర్ణము : ష॥గ॥ 500-00 = 418-05 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం.8820/2021** గల స్థిరాస్తి నివేశన ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు:** 30'-0'' వెడల్పు గల రోడ్డు, **పడమర** : 30'-0'' వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 43, 50, **దక్షిణం** : ప్లాటు నెం. 46, 47.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

దండి భాస్కర్‌కు నివాళి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 17: సీపీఐ నాయకుడు దండి భాస్కర్ 8వ వర్ధంతిని మండలంలోని ఏదులాపురం గ్రామంలో పార్టీ నాయకులు బుధవారం నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ నాయకుడిగా, జర్నలిస్టుగా సైతం భాస్కర్ అందించిన సేవలు మరువలేనివన్నారు. చెరుకుపల్లి భాస్కర్, మహ్మద్ మౌలానా, సింగు నర్సింహారావు, దండి సురేష్, సిద్దినేని కర్ణాకర్, చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దంపతుల ఆత్మహత్యాయత్నం

ఆమె మృతి, ఆస్పత్రికి అతడు

సత్తుపల్లి, ఏప్రిల్ 17: ఆ ఇద్దరు దంపతుల మధ్య కలతలు ఏర్పడ్డాయి. కలహాలకు దారితీశాయి. సంసార జీవితంలో ఇవన్నీ సాధారణమేనని వారు తేలిగ్గా తీసుకోలేకపోయారు. తడబడితే-పొరబడితే.. తప్పు దిద్దుకోవాలని, ఒకరినొకరు తెలుసుకుని-ఒడుదుడుకులు తట్టుకుని కలిసి బతకాలని... పెళ్లి నాడు పెద్దలు చెప్పిన మాటలను మరిచినట్టున్నారు. ప్రాణాలు తీసుకోవాలనుకున్నారు.. పురుగుమందు తాగారు. ఆమె చనిపోయింది, అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కల్లూరులోని పుల్లయ్యబంజర్ రోడ్‌లో ఈ విషాద ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు... పుల్లయ్యబంజరు రోడ్‌లో రైస్‌మిల్ యజమాని చల్లా నర్సింహారావు-పుష్పావతి దంపతులు నివసిస్తున్నారు. తమ మధ్య కలతలు-కలహాల నేపథ్యంలో వీరిద్దరూ మంగళవారం సాయంత్రం పురుగుమందు తాగారు. వీరి ఇద్దరు కుమార్తెలు హైదరాబాద్‌లో ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం పెద్ద కుమార్తె తన తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. ఎంతకీ ఫోన్ ఎత్తకపోవడంతో, కల్లూరులోనే ఉంటున్న తన తాత (పుష్పావతి తండ్రి) వెంకటేశ్వరరావుకు సమాచారమిచ్చింది. ఆయన వెంటనే మరో వ్యక్తిని వెంటబెట్టుకుని కుమార్తె ఇంటికి వెళ్లేసరికి.. కుమార్తె, అల్లుడు.. ఇద్దరూ అచేతనంగా పడి ఉన్నారు. స్థానికుల సహాయంతో డాక్టర్‌ను పిలిపించారు. వారిద్దరినీ డాక్టర్ పరీక్షించారు. పుష్పావతి మృతిచెందిందని చెప్పారు. అంతా కలిసి నర్సింహారావును ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. కల్లూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న నర్సింహారావు

సువార్త పండుగల పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం, ఏప్రిల్ 17: జీసస్ గ్రేస్ టైమ్స్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో మూడు రోజులు నిర్వహించే సువార్త పండుగల పోస్టర్లను సంఘ బాధ్యులు ఆవిష్కరించారు. ఖమ్మంలోని సంఘం చర్చి వద్ద బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు పాస్టర్ పీటర్ విజయ్ మాట్లాడుతూ.. కురవి పీహెచ్‌సీ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో ఈ నెల 23 నుంచి 25 వరకూ ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల సమయంలో సువార్త పండుగలు నిర్వహించనున్నట్లు వివరించారు. రోగుల కోసం ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయన్నారు. పాస్టర్లు జాన్ మార్క్, డేవిడ్, ప్రభుదాస్, సభా నిర్వాహకులు కుంచపు శ్రీనివాస్, సంఘస్తులు దమయంతమ్మ, సౌందర్య, వినీత్, డేవిడ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న పాస్టర్ పీటర్ విజయ్ తదితరులు

సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలి

కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : శ్రీరామ మహాపట్టాభిషేకం గురువారం జరగనున్నందున రాష్ట్ర గవర్నర్ హాజరుకానున్నారని, విధులు కేటాయించిన అధికారులు ఉదయం 6గంటలకే కేటాయించిన విధులకు హాజరుకావాలని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గవర్నర్ పర్యటనపై బుధవారం ఐటీసీ విశ్రాంతి భవనంలో రెవెన్యూ, డీఆర్‌డీఏ, జెడ్పీ, పంచాయతీరాజ్ తదితరశాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శ్రీరామ పట్టాభిషేకం వేడుకలకు విధులు కేటాయించిన సెక్టార్ల అధికారులు సకాలంలో సెక్టార్లకు చేరుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మహా పట్టాభిషేకం కార్యక్రమాలకు కూడా స్ఫూర్తితో ఉదయం 6 గంటలకు సెక్టార్లకు చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. గవర్నర్ టైం టూ టైం షెడ్యూల్ ఫాలో కావాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌డీవో విద్యాచందన, జడ్పీ సీఈవో ప్రసూనరాణి, డీపీవో చంద్రమౌలి, ఆర్డీవోలు దామోదర్‌రావు, మధు, ఎస్‌డీసీ సుమ పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

అశ్వారావుపేట, ఏప్రిల్ 17 : కోడి పందేల స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అల్లిగూడెం సమీపంలో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై శ్రీరాముల శ్రీను సిబ్బందితో దాడి చేశారు. దాడిలో ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకుని రూ.4,500 నగదు, రెండు కోడి పుంజులు, 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జూదరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గోదావరిలో వ్యక్తిని కాపాడిన గజ ఈతగాళ్లు

భద్రాచలం, ఏప్రిల్ 17 : సీతారాముల కల్యాణం వీక్షించేందుకు వచ్చిన అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన అంకినపల్లి భద్రయ్య గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోతుండడంతో ఒడ్డున ఉన్న గజ ఈతగాళ్లు గోదావరిలోకి వెళ్లి కొట్టుకు పోతున్న భద్రయ్యను కాపాడి ఒడ్డుకు తీసుకువచ్చారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: మండలంలోని జగన్నాథపురం పెద్దమ్మ గుడి పార్కింగ్ ప్రదేశంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఐదు అడుగుల ఎత్తు, సుమారు 55 ఏళ్ల వయసు కలిగిన ఓ వ్యక్తి మధ్యాహ్నం పెద్దమ్మగుడి పార్కింగ్ ప్రదేశంలో మృతిచెంది ఉన్నాడు. అతడి శరీరంపై తెల్ల రంగు చొక్కా, ప్యాంటు ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు గమనించి పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించారు. దీతో పంచాయతీ సిబ్బంది ఆ మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కార్యదర్శి సాయిరాం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాయిరాంపురంలో మంచినీటి ఎద్దడి

ములకలపల్లి, ఏప్రిల్ 17 : మండలంలోని మూకమామిడి పంచాయతీ సాయిరాంపురంలో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొంది. వారం రోజుల నుంచి గ్రామానికి మంచినీటి సరఫరా కావడంలేదు. ఈ విషయమై ప్రత్యేకాధికారి, సెక్రటరీకి సమస్య తెలిపినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మంచినీరు లేకపోవడంతో వ్యవసాయ బోరు బావి నుంచి ప్రజలు నీటిని తెచ్చుకుంటున్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్నపిల్లలు, వృద్ధులు తాగునీటికి తహతహలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిపై దాడి చేసిన ఘటన పాల్వంచ మండలంలోని తోగ్గూడెంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. తోగ్గూడేనికి చెందిన సరియం రంగారావుకు అదే గ్రామానికి చెందిన బొర్రా సురేష్, ఏడుకొండలుకు పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సురేశ్, ఏడుకొండలు కలిసి మంగళవారం రాత్రి రంగారావును దూషించారు. కర్రలతో అతడిపై దాడి చేశారు. ఈ ఘటనలో రంగారావు ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం రంగారావు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిష్టారం సమస్యలు తీర్చాలని వినతి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 17: సింగరేణి ప్రభావిత గ్రామమైన కిష్టారంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం సింగరేణి సీఎండీ బలరామ్‌కు హైదరాబాద్‌లో వినతిపత్రం ఇచ్చారు. నాయకులు రావి నాగేశ్వరరావు, రేణుక, కొలపనేని ధనుంజయ, దండు యోహాన్, పుచ్చకాయల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎండీకి వినతిపత్రం ఇస్తున్న కిష్టారం గ్రామస్తులు

మైనార్టీ గురుకుల కళాశాల సందర్శన

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 17: స్థానిక మైనార్టీ గురుకుల కళాశాలను మైనార్టీ గురుకులాల జిల్లా ఇన్‌చార్జ్ ఎండి.ఖాసీం బుధవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయనను ప్రిన్సిపాల్ వెంకటరామయ్య, అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ వెంకటరామయ్య, ఆర్ఎల్‌సీ అధికారి అరుణకుమారి, జిల్లా విజిలెన్స్ టీమ్ కే.సీతారాములు, ఎండి.జమీల్, జిల్లా విద్యా సమన్వయకర్త ఎస్‌కె.అప్రోజ్, ఉమ్మడి జిల్లా మైనార్టీ గురుకులాల హెచ్ఎంలు, కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

గురుకులం జిల్లా ఇన్‌చార్జ్ ఎండి.ఖాసీంను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటరామయ్య

బీఆర్ఎస్ నాయకుడికి నివాళి

ఎర్రుపాలెం, ఏప్రిల్ 16: ఎర్రుపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దేవరకొండ ప్రభాకర్‌రావు బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. మృతదేహాన్ని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సందర్శించి నివాళి అర్పించారు. ప్రభాకర్‌రావు సోదరుడైన రవికుమార్‌ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, నామా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు కూడా సంతాపం తెలిపారు.

నివాళి అర్పిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ కమల్‌రాజు

'కాంగ్రెస్‌ను బొంద పెడతాం'

మధిర, ఏప్రిల్ 17: మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొంద పెడతామని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ అన్నారు. ఆయన బుధవారం మధిరలో విలేకరులతో మాట్లాడారు. మాదిగ జాతికి సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు రాజకీయంగా ప్రాధాన్యం లేదన్నారు. నాయకులు చిలకా నాగరాజు, ఊటుకూరి రత్నాకర్, కనకపుడి శ్రీను, రాయవరపు దాసు, రాజారత్నం, ఆశీర్వాదం పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

సత్తుపల్లి, ఏప్రిల్ 17: పట్టణానికి చెందిన ఓ వ్యక్తి చెరువులో పడిన మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని జవహర్‌నగర్‌కు చెందిన తాపీ కార్మికుడు గుంజా మారేశ్వరరావు(38) మంగళవారం రాత్రి బహిర్భూమి కోసం చెరువు వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. బుధవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన కొందరు చెరువులో మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని పోలీసులు బయటకు తీయించి, జవహర్ నగర్‌కు చెందిన మారేశ్వరరావుగా గుర్తించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని సోదరుడు వెంకటేశ్వరరావు ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616